# సమత

అనాథ జన్మం బాబూ!

ధర్మం చెయ్యండీ నాయనా... అన్న మాటలు నా చెవుల్ని ఆకట్టుకున్నాయి.

అప్రయత్నంగా అటు తిరిగి చూసాను.

ఆమెకు పద్దెనిమిదేళ్ళవయసుంటుందేమో! సన్నగా చామన చాయలో వుంది. గుండ్రని ముఖం తీర్చిదిద్దినట్లున్న కనుబొమలూ చిత్రవులా వుంది. పాపం! అమాయకమైన ఆ ముఖం మాత్రం స్ఫోటకపు మచ్చలతో నిండి వికృతంగా వుంది.

చిరుగులు పట్టిన చీర మట్టిరంగు రవికె ఆమె వంటికి సరిగ్గా అతుక్కుపోయినట్లున్నాయి.

ఆమె పేదతనానికి ప్రతిరూపంలా మాముందు నిల్చుందేమోననిపించింది.

కిటికీపక్క సీట్లో కూచున్న నేను ఆమెనే పరికిస్తున్నాను.

జేలగా చూసి ఆమె చూపులు ఒక్క క్షణం నామీద నిలిచాయి.

మరుక్షణమే ఆమె తనదృష్టి మరోవేపు తిప్పుకుంది.

అదేముఖం... అదేకళ్ళు... అదేపోలికలు... ఎవరినో జ్ఞాపకం తెస్తున్నాయి.

ఆలోచనలు స్తంభించి పోయిన మనసు పారిపోయిన గతం వేపు పరుగు తీసింది.

ఆమె

నాస్నేహితురాలు లక్ష్మి!

రామం చెల్లెలు.

ఒకనాటి పవిత్ర స్నేహ మాధుర్యం నామనసును గిలిగింతలు పెడుతోంది.



విజయసారథి ప్రొడక్షన్సువారి

సముజ్వల జానపద చిత్రం

'వీరపూజ' లో

శ్రీ కాంతారావు.

ఆనాటి ఆటలు పాటలూ అన్నీ లీలగా గుర్తుకొస్తున్నాయి.

చిన్ననాటి మధురానుభావాలు మనసును పరవశింప జేస్తున్నాయి.

ఎంత అల్లరిచేసేవాళ్ళమని! యిసికతో గూళ్ళు కట్టడంతో ప్రారంభిస్తే; గోటీబిల్ల లాడటం; చెక్కెక్కి కోతికొమ్మచ్చు లాట లాడిందాక రకరకాల ఆటలు ఆడేవాళ్ళం.

ఆ చిలిపి మాటలూ- ఆ అల్లరి చేష్టలు కథలూ- గాధలూ అన్నీ మనసుని చిత్రంగా అనంద పరుస్తాయిానాడు.

లక్ష్మి-రామం యిద్దరూ చిన్ననాడే తల్లిని కోల్పోయారు. తండ్రిగారే అన్నివిధాలా సంరక్షిస్తూ వచ్చేవారు.

ఆ పల్లెటూళ్లో రామం తండ్రిని ఎరుగని వారెవరూ వుండరనుకుంటాను. వూరుమాత్రం చిన్నది.

వూళ్ళోఎవరికి ఏపనగలుకావలసివచ్చిన చిన బాబుగారే చెయ్యాలి. మంచితనానికి పేరుగా చినబాబుగారే కనిపించేవారు.

రచన :

- శ్రీ చిల్లా సత్యనారాయణ రెడ్డి -

తనవాళ్ళయింటికి వెళ్ళినపుడు ఎంత ఆదరంగా చూసేవారని!

పిల్లలంటే అయనకెంతో అభిమానం.

పిల్లలు దైవంతో సమానమని చెప్తుండే వారు మా ఆటలూ- పాటలూ అన్నీచూసి, స్నేహపూర్వకంగా నవ్వేవారు.

అదే చనువు వారితో మరింత సాన్నిహిత్యాన్ని ఏర్పరిచేది.

సెలవురోజువస్తేచాలు పిల్లలందరం మా తోటలోచేరి వింత వింత కబుర్లు చెప్పుకొని రకరకాల ఆటలు ఆడుకొనేవాళ్ళం.

రోజూకలిసే బడికివెళ్ళటం వచ్చేటపుడు యింటివరకూ కలిసిరావటం చేసేవాళ్ళం.

సాయంత్రం చీకటిపడేదాక ఆడుకుని, పైవేటు చెప్పించుకునేక ఎవరిళ్ళకు వాళ్ళు చేరుకునేవాళ్ళం.


♦

ఈమధ్య గృహిణి అయిన తార

శ్రీమతి బి. సరోజాదేవి,

భర్త పేరు శ్రీ హర్ష.

♦



తను అయిదవ తరగతి చదువుతుండగా కాబోలు నాన్నగారికి మరో వూరు బదిలీ అయింది.

తనకి ఆ వూరిని స్నేహితున్నీ వదలటానికి ఎంత ఇష్టం లేకపోయినప్పటికీ, బలవంతంగా వదలిరాక తప్పిందికాదు.

పాపం! రామం, లక్ష్మి తనని విడిచిపెట్టలేక ఎంత బాధ పడ్డారో! అమాయకమయిన ఆచిన్నతనాన్ని! - ఆ మధుర స్నేహబాంధవ్యాన్ని; ఎలా విస్మరించగలం!?

కాలగమనంలో అనేక మార్పులూ చేర్పులూ జరిగాయి.

తను పెరిగి పెద్దవాడయ్యాడు.

అంతేకాక తను యిప్పుడో యింజనీరు!

తనకీనాడు కావలసినంత సంపదా, సంఘంలో పలుకుబడి, హోదా అన్నీ వున్నాయి.

కాని యిదేమిటి! లక్ష్మి! నాచిన్ననాటి స్నేహితురాలు, నాస్నేహితుని చెల్లెలు ఇంత దీనావస్థలో వుండేమిటి? రామం ఎక్కడా? బాబాయి మామేమిటి? ఎందుకిలా జరిగింది? లక్ష్మికి ఎవరూ లేరా? అయ్యో! భగవంతుడా? వాళ్ళకెందుకు ఇంత అన్యాయం చేశావు? వారేపాపం చేశారనీ?...ఒక్కసారి నామనసు దేవినట్లయింది.

పదే పదే ఆ అమ్మాయి ముఖం నాకళ్ళ ముందు దోబూచులాడుతూవుంది.

ఆమె పరిస్థితికి నామనసు జాలిలో బరువెక్కుతోంది.

ఆమె నాకళ్ళముందు మరొకరిని యాచించటం నాకెంతో కష్టమనిపిస్తుంది. రామం అయితే యిలాచూస్తూ జరగనిచ్చేవాడా? అయినా తనేం చెయ్యగలడు?

యింతలో ఆమె ఒక్కొక్క అడుగు భారంగా వేసుకుంటూ వస్తుంది.


కంపార్టుమెంటులోవున్న యితరుల సంగతేమో నాకు తెలీదు కాని; నా మనసెందుకో అమితంగా ఆరాటపడుతోంది.

ఆమెగాని నన్ను గుర్తుపట్టలేదుకదా! బహుశా గుర్తించకపోయి వుండవచ్చును.

ఆనాటి రాజుకు యీనాటి రాజుకు తేడా వుండకంటూ వుంటుందా? ఖరీదయిన సూటులో తను దొరబాబులా వుంటే; ఆమె ఇంకా గుర్తుపడుతుందనే అనుమానమా? అయినా గుర్తుపడితేనేం? అమ్మో! యికనేమయినావుందా!!.. తొందరపడి పలకరిస్తేనో!... అదీ ఇంత మందిలో!!... అప్పుడు నాసంగతేంకాను? నలుగురిలో నగుబాటుకదూ! తన పరిస్థితి? ఒక బిచ్చమెత్తుకునేపిల్ల... అందులోనూ... వయసులోవున్నది... తనతో అంత యిదిగా మాట్లాడితే నలుగురూ ఏమనుకుంటారు? ఎన్నెన్ని అర్థాలు తీస్తారు? తన పరువు సంగతేమిటి? తన అంతస్థూ... తన హోదా... తన గౌరవం... అన్నీ ఏమవ్వాలి? వాళ్ళు వేసే ప్రశ్నలకు ఏమని సమాధానం చెప్పుకోవాలి? సిగ్గుగా వుండదూ?...

'సిగ్గుపడాల్సినంత తప్పుపని నువ్వేమీ చెయ్యటంలేదు మిస్టర్! స్నేహితురాలిని పలకరించటంకూడా ఒక నేరమా! తప్పు చెయ్యం[illegible]సినవాడిలా భయపడ్డమెందుకూ?





ఆమె అంతటి దీనావస్థలోవుంటే నువ్వుచేసే సహాయమిదేనా? నీ చెల్లెలేఅయితే నువ్విలా వూరుకోగలిగే వాడవా? పోనీ సహాయమే చెయ్యలేని వాడవి పలకరించడానికేం? నీసొమ్మేంపోతుంది? నీ అంతస్థు; సంఘంలో నీ గౌరవం? అంతలోనే తగ్గిపోతాయా? సాటి మానవులపట్ల యిలాగేనా వ్యవహరించటం? నిన్ను నీవు గౌరవించుకోలేకపోతేఎదుటివారిని నువ్వేంగౌరవిస్తావు? నువ్వేఆలోచించు. మించి పోయిందిలేదు. లోకంలో మిగిలిపోయేవి మంచీ - చెడ్డా! రాలిపోయే తనువులకోసం తెలిసి తెలిసీ ఏపాట్లు పడతారు మానవులు. మనం మిగిలిపోతామా చెప్పు? మనం అంత రించినా; మన మంచిమాత్రం మిగిలిపోతుంది. మనజీవితంలో ఎన్ని మంచికార్యాలు చేయ్య గలుగుతున్నాం అన్నది ఆలోచించుకో? యిది న్యాయమేనా? నీప్రవర్తన సరైనదేనా? ఆదే నా నీకర్తవ్యం? ధర్మమేనా నువ్వవలంబిస్తున్న మార్గం! చెప్పవేం రాజా! చెప్పవేం?... అంతరాత్మ చేస్తున్నప్రశ్నలకి తను సమాధా నం చెప్పలేకపోతున్నాడు. చెప్పలేక పోతు న్నాడనేకంటే, సగం చచ్చిపోతున్నాడంటే నయం. శరీరం చెమటలు కక్కుతోంది, కళ్ళు తిరుగుతున్నట్లున్నాయి. మెదడు బ్రద్ద లయి పోతున్నట్లుంది.మరేదో...మరేదో లో కంలోవున్నట్లు అంతాఅయోమయంగావుంది.

యింతలో లక్ష్మి నన్ను సమీపించి నా ముందర ఆగకుండానే నన్నుదాటి వెళ్ళి పోయింది.

నా గుండెల్లో చెలరేగుతున్న తుఫాను అంతమయ్యేసరికి బండి వాల్టేరు స్టేషనులో ఆగింది.

చేతిలోబాగ్ తీసుకుని బండిదిగి చకచకా నడుస్తున్నాను.

నడుస్తున్నానన్నమాటేకాని అనేకమైన ఆలోచనలతో నామనసు చికాకుగావుంది.

కర్చీఫ్‌తో ముఖం ఒత్తుకుంటూ బుక్‌స్టాల్ దగ్గర ఆగిననేను వీక్లీతీసుకుని పేజీలు తిరగే స్తున్నాను.

నాపక్కన ఎవరూలేనట్లే వుంది.

రెండు మూడు పేజీలుత్రిప్పానో లేదో ''రాజ్‌బాబూ''... అన్నపిలుపు నన్ను గతుక్కుమనేలా చేసింది.

భారంగా తల తిప్పిచూసాను.

ఆమె!

ఆమె యింకెవరోకాదు లక్ష్మి!!

అంతమందిలో పలకరిస్తే తను చిన్న బోతాడేమోనని గాబోలు ఇక్కడ ఎవ్వరూ లేరని తెలిసి తనని ఒంటరిగా పలకరించి తనని పరిచయం చేసుకుంటోంది. పాపం! ఆడదెంత సంస్కారహృదయం! యింత మంచి పిల్లని తనెంత తక్కువగా ఆలోచించాడు. ఆమె ఔన్నత్యాన్ని తెలుసుకోలేని మూర్ఖుడుతను. ఎంత చదువుకుంటేనేం లాభం! ఎదుటివాళ్ళని అర్థంచేసుకునే యింగితంలేనపుడు. అయినా లక్ష్మి! ఎంత తప్పుపనిచేశావు. నువ్వంతమంది లోనే పలకరించపోయావా? నన్నెందుకు వదలిపెట్టావు: నిజంగా నన్ను మన్నించు తారా? ఎవరయినా!... యీలాసాగుతున్న ఆలోచనలు ''నన్ను గుర్తించేరా'' ...అన్న లక్ష్మి మాటలతో బ్రేకులు పడినట్లయ్యాయి.

'నిన్ను గుర్తించకేం లక్ష్మి!' అన్నాను బరువుగా.

'పేదవాళ్ళంపదో'... అన్న లక్ష్మి మాటలు నేను ఖాతరుచెయ్యలేదు. ఎందు చేతనంటే—

'నామలక్ష్మి ఒకటి నాచెల్లెవొకటికాదు. అన్నభావం—నామనసుని పులకరింప చేసింది.